వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 55 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-







# నాలుగు రోజుల్లోనే నోటిఫికేషన్

**-స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారుకు కలెక్టర్ల ముమ్మర కసరత్తు**
**-నేడు సర్కారుకు సీల్డ్ కవర్‌లో అందజేత..**
**-పరిశీలించి జీవో ఇవ్వనున్న ప్రభుత్వం.. ఆ తర్వాత నోటిఫికేషన్!**
**-రిజర్వేషన్లకు 6 రకాల నివేదికలిచ్చిన కమిషన్..**
**-దాని ప్రకారమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు**


హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రోజుల్లోనే నోటిఫికేషన్ విడుదల చేయనుందా? నేటి (మంగళవారం) సాయంత్రానికే రిజర్వేషన్లు ఖరారు కానున్నాయా? అంటే విశ్వసనీయ వర్గాలు అవుననే అంటున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పటికే మొదలైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ మంగళవారం సాయంత్రానికి పూర్తి కానున్నట్లు తెలిసింది. ఆ వివరాలన్నీ ప్రభుత్వానికి సీల్డ్ కవర్లో అందనున్నాయి. వాటిని పరిశీలించిన అన ంతరం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు జిల్లాల కలెక్టర్లకు తెలిపాయి. రిజర్వేషన్ల ఖరారు పూర్తయిన తర్వాత.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపేలా సర్కారు ప్రత్యేక ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఆ తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం. కాగా, ఈ నెల 30లోగా స్థానిక ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించి, పంపిన బిల్లులపై కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అందుకే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, తాజాగా ప్రత్యేక జీవోతో ఎన్నికలకు వెళ్తున్నామని, అందుకు కొంత సమయం కావాలంటూ ప్రభుత్వం హైకోర్టును కోరనున్నట్లు తెలిసింది. మరోవైపు స్థానిక ఎన్నికల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

## కమిషన్ నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు..

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్.. ఇలా 6 ర కాల నివేదికలను కమిషన్ తయారు చేసింది. ఆయా పదవుల్లో బీసీలకు కేటాయించాల్సిన రిజర్వేషన్ల వివరాలను పేర్కొంది. గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్‌లకు ఎంత మేర రిజర్వేషన్ కేటాయించాలి? వార్డుల్లో ఎంతమంది బీసీలు ఉన్నారు? ఒకవేళ బీసీలకు సర్పంచ్ పోస్టును ఇవ్వాలంటే గ్రామం మొత్తం మీద బీసీలు ఎందరు ఉన్నారనే అంశాలను పరిగణనలోకి తీసుకుంది. మండల స్థాయి పోస్టులైన ఎంపీటీసీ, ఎంపీపీలకూ ఇదే విధానాన్ని వర్తింపజేయనున్నారు. ఇక జడ్పీటీసీ సభ్యులు, జడ్పీ చైర్మన్‌ల అంశంలోనూ రాష్ట్రస్థాయిలో ఉన్న వివరాలను పరిగణనలోకి తీసుకుంది. దీని ప్రకారమే ప్రస్తుతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం, బీసీలకు 2024 కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించనున్నారు. అలాగే వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోబీ సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోబీ ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లుబీ జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేయనున్నారు.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 55 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## పైలట్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం..

- ఎయిరిండియా ప్రమాదంపై సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,**
అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలెట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది.ఏఏఐబీ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ

-మిగతా 3 లో



## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

- దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం
- ప్రజలకు మోడీ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ,**
నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన @“T సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన రేట్లు– 375 వస్తువులపై వర్తిస్తాయని

-మిగతా 3 లో

## రహదారుల నిర్మాణానికి త్వరగా
# భూసేకరణ

**రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి**

- భూ సేకరణ విషయంలో మానవీయ కోణం
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- చిన్నచిన్న కారణాలతో పనులు ఆలస్యం కారాదు
- రహదారుల నిర్మాణపై ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్,**
తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ పక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలనురైతులకు వివరించి పక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ

-మిగతా 3 లో





## జీఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

- అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**భువనగిరి,**
జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోడీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు– చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన

-మిగతా 3 లో




## ఎల్‌ఎస్-6 బాంబులతో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ అటాక్..

- ఖైబర్ ఫక్తున్‌ఖ్వాలో 30 మంది మృతి

**న్యూఢిల్లీ,**
ఖైబర్ ఫక్తునఖ్వా ప్రావిన్సులో ఓ గ్రామంపై పాకిస్థాన్ వైమానిక దళందాడి చేసింది. ఆ దాడిలో సుమారు 30 మంది గ్రామస్థులు మరణించినట్లు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు ఈ అటాక్ జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. పాకిస్థాన్ యుద్ధ విమానాలు 8 ఎల్‌ఎస్-6 బాంబులను తిరహ్ లోయలో ఉన్న మాత్రే దారా గ్రామంపై జార విడిచింది. ఆ బాంబుల వల్ల భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అనేక మంది గాయపడినట్లు స్థానిక మీడియా పేర్కొన్నారు.బాంబులు జారవిడిచిన ప్రాంతం నుంచి అనేక ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. చాలా హృదయవిదారకర పరిస్థితి అక్కడ ఉన్నది. చిన్నారుల మృతదేహాలను కూడా పడి ఉన్నట్లు గుర్తించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు ప్రక్రియ కొనసాగుతున్నది. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.గతంలో

-మిగతా 3 లో



## నగరంలో మరోమారు కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

**హైదరాబాద్,**
రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు– అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

-మిగతా 3 లో



### దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల
## ఆక్రమణలు కూల్చండి

- పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమ్మ రాజ్యం అంటు పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

**మేడ్చల్,**
హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పెదల జీవితాలతో

-మిగతా 3 లో

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

- 34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చెల్లింపు

**హైదరాబాద్,**
దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు.

-మిగతా 3 లో

## కాంగ్రెస్ ఓటేస్తే మన ఇండ్లను కూల్చేందుకు
# లైసెన్స్ ఇచ్చినట్లే



- పేదల ఇండ్లను రేవంత్‌రెడ్డి ఆదివారమే ఎందుకు కూల్చివేస్తునారు
- హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు వద్దని స్పష్టంగా చెప్పింది
- హైడ్రా బుల్డోజర్ పేదల ఇండ్లపైకే వెళ్తుంది.. పెద్దల ఇండ్లకు వెళ్లదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

**హైదరాబాద్,**
కాంగ్రెస్‌కు ఓటేస్తే మన ఇండ్లను కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ బూత్‌స్థాయి సమావేశం సోమవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై.. మాట్లాడుతూ పేద ఇండ్లను రేవంత్‌రెడ్డి ఆదివారమే ఎందుకు కూల్చివేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో హైకోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు వద్దని స్పష్టంగా చెప్పిందని గుర్తు చేశారు. గాజులరామారంలో కోర్టు సెలవు రోజులు చూసుకొని మరీ పేదల ఇండ్లను కూల్చేశారని ఆరోపించారు. ఇవాళ గాజులరామారం..

-మిగతా 3 లో

## మూడు విడతల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు!



- నవంబర్ 5 నుంచి 15 వరకు..

**న్యూఢిల్లీ**
బీహార్‌లో అసెంబ్లీ గడువు మరో రెండు నెలల్లో ముగియనుంది. దీంతో ఎన్నికల ఏర్పాట్లను కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఛాత్ పూజా సంబురాలు ముగిన తర్వాత ఎన్నికల ప్రక్రియ చేపట్టాలనే యోచనలో ఉన్న ఈసీ.. నవంబర్ 5 నుంచి 15 వరకు మూడు దశల్లో నిర్వహించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలోలానే ఈ సారి కూడా మూడు దశల్లో ఎలక్షన్లను నిర్వహించనున్నట్లు ఇండియా టుడే వర్గాలు వెల్లడించాయి. వచ్చే వారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీహార్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని పేర్కొంది.బీహార్ అసెంబ్లీ కాలపరిమితి నవంబర్ 22వ తేదీన ముగుస్తుంది.

-మిగతా 3 లో

# పరువు నష్టాన్ని నేర రహితంగా పరిగణించే సమయమొచ్చింది!

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ,- ప్రజా స్వేచ్ఛ**

పరువు నష్టం కేసులను నేర రహితంగా పరిగణించాలన్న వాదనపై సుప్రీంకోర్టు సోమవారం సానుకూలత వ్యక్తం చేసింది. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ(జేఎన్‌యూ) రిటైర్డ్ ప్రొఫెసర్ అమితా సింగ్ ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ ది వైర్‌పై దాఖలు చేసిన పరువు నష్టం వ్యాజ్యం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు అభిప్రాయం వ్యక్తం చేసింది. ది వైర్‌ని నడుపుతున్న ఫౌండేషన్ ఫర్ ఇండిపెండెంట్ జర్నలిజం దాఖలు చేసిన పిటిషన్‌పై అమితా సింగ్‌కి జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం నోటీసు జారీ చేసింది. “పరువు నష్టం కేసులను నేర రహితంగా పరిగణించాల్సిన సమయం ఆసన్నమైంది అంటూ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. న్యూస్ పోర్టల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ధర్మాసనం వ్యాఖ్యలతో ఏకీభవించారు.

# భర్త ప్రియురాలి నుంచి పరిహారం కోరవచ్చు

## భార్య పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

తమ వివాహాన్ని ముక్కలు చేసి, తమ ప్రేమను దెబ్బతీసిన తన జీవిత భాగస్వామికి చెందిన కొత్త భాగస్వామి నుంచి భర్త లేదా భార్య నష్టపరిహారాన్ని కోరవచ్చని ఢిల్లీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై సెప్టెంబర్ 15న విచారణ జరిపిన జస్టిస్ పురుషేంద్ర కౌరవ్ అక్రమ సంబంధం అన్నది ఇప్పుడు నేరం కాదని, కాని దాని పర్యవసానాలు ప్రమాదకరంగా ఉంటాయని చెప్పారు. వివాహ పవిత్రతపై మనుషులకు కొన్ని అంచనాలు ఉంటాయని, అయితే వ్యక్తిగత స్వేచ్ఛను కోరుకోవడం నేరం కాదని న్యాయమూర్తి తెలిపారు.అక్రమ సంబంధాన్ని నేరంగా పరిగణించి శిక్షించలేమని, కాని అది జీవితానికి, హక్కులకు ప్రమాదకరంగా పరిణమించగలదని ఆయన అన్నారు. జోసెఫ్ షైన్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ అక్రమ సంబంధాలను నేరరహితంగా ప్రకటించిన విషయాన్ని హైకోర్టు గుర్తు చేసింది. అయితే వివాహేతర సంబంధాలకు సుప్రీంకోర్టు లైసెన్సు ప్రకటించలేదని కూడా న్యాయమూర్తి గుర్తు చేశారు. కాగా, వివాహ బంధాన్ని తెంపినందుకు జీవిత భాగస్వామికి చెందిన కొత్త భాగస్వామి నుంచి ఆర్థిక పరిహారం పొందే మొదటి కేసుగా ఇది నిలుస్తుంది.

# విమానం ఎగురుతుండగా కాక్‌పిట్‌లోకి ప్యాసింజర్!

## బెంగళూరు-వారణాసి విమానంలో ఘటన

**బెంగళూరు ప్రజా స్వేచ్ఛ**



బెంగళూరు నుంచి వారణాసి వెళుతున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సోమవారం అనూహ్య సంఘటన జరిగింది. లావేటరీ కోసం వెతుకుతూ ఓ ప్రయాణికుడు కాక్‌పిట్ ప్రవేశ ప్రాంతంలోకి వెళ్లారు. సిబ్బంది ఆయనను అడ్డుకున్నారు.వారణాసి విమానాశ్రయంలో దిగిన వెంటనే అతడిని సీఐఎస్‌ఎఫ్ అధికారులు అరెస్ట్ చేసి, పోలీసులకు అప్పగించారు. వారణాసిలోని ఫూల్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ప్రవీణ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, కాక్‌పిట్ తలుపును తెరిచేందుకు ప్రయత్నించినట్లు ఒక వ్యక్తిపై కేసు నమోదైనట్లు చెప్పారు.

# దూసుకొస్తున్న టైఫూన్ రాగస ..

## ఎమర్జెన్సీ ప్రకటించిన చైనా



**బీజింగ్ ప్రజా స్వేచ్ఛ**

చైనా వాతావరణ శాఖ తీవ్ర స్థాయి హెచ్చరిక జారీ చేసింది. టైఫూన్ రాగస దూసుకొస్తున్న నేపథ్యంలో లెవల్ 2 ఎమర్జెన్సీ ప్రకటన చేసింది. ఈ ఏడాది ఇదే అత్యంత శక్తివంతమైన టైఫూన్ అని ఇప్పటికే చైనా వాతావర్ శాఖ తెలిపింది. ఈ ఏడాది వస్తున్న 18వ టైఫూన్ అని పేర్కొన్నది. రాగసను సూపర్ టైఫూన్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం పిలిప్పీన్స్ రాజధాని మనీలాకు కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఆ టైఫూన్ కేంద్రీకృతమై ఉన్నట్లు చైనా వెదర్ శాఖ చెప్పింది. బుధవారం నాటికి చైనా తీరాన్ని ఆ టైఫూన్ చేరుకునే అవకాశాలు ఉన్నాయి. మంగళవారం దక్షిణ చైనా సముద్రంలోకి ఆ టైఫూన్ ప్రవేశించనున్నది. సెప్టెంబర్ 23 నుంచి 26 వరకు గువాంగ్‌డాంగ్, సెంట్రల్, సదరన్ గాంగ్జీ, సదరన్ ఫుజియన్, సదరన్ హునాన్, ఈస్ట్రన్ యునాన్, హైనన్ దీవిలో అతి భారీ వర్షాలు కురిసే ఛాన్సు ఉంది

# అన్ని రాష్ట్రాల్లో ‘సర్’ ఈ నెల 30లోగా

-సర్’ అమలుకు సిద్ధంగా ఉండాలని సీఈవోలకు ఈసీ ఆదేశం
-అన్ని రాష్ట్రాల్లో ఇదివరకు చేపట్టిన ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని సూచన
-బీహార్ ‘సర్’పై విమర్శలు.. సుప్రీంలో కేసు
-ఈ క్రమంలో ఈసీ నిర్ణయంపై సర్వత్రా చర్చ



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్)ను చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ సిద్ధమవుతున్నది. ‘సర్’ కోసం రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు (సీఈవో) ఈ నెల 30లోగా సిద్ధంగా ఉండాలని ఈసీ కోరింది. ప్రతి రాష్ట్రంలో చివరిసారి చేపట్టిన ‘సర్’ ఆధారంగా ఓటర్ల జాబితాను సవరించాల్సి ఉంటుందని ఈసీ గుర్తు చేసింది. ఈ క్రమంలో ఇంతకు ముందు ప్రచురించిన రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు ఈసీ తెలిపింది. ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమాన్ని (సర్) అక్టోబర్- నవంబర్ నాటికి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని ఈసీ సూత్రప్రాయంగా వివరించింది. 2008లో ఢిల్లీలో, 2006లో ఉత్తరాఖండ్‌లో, 2003లో బీహార్‌లో చివరిసారిగా ‘సర్’ను నిర్వహించారు. మిగతా రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను 2002 నుంచి 2004 మధ్య పూర్తి చేశారు. పలు రాష్ట్రాల సీఈవోలు ఇప్పటికే ఈ జాబితాలను వెబ్‌సైట్లలో అప్‌లోడ్ కూడా చేశారు. కాగా బీహార్ తర్వాత దేశవ్యాప్తంగా ‘సర్’ను అమలు చేస్తామని ఈసీ ప్రకటించింది.

**బీహార్‌లో ‘సర్’ రచ్చ**

ఈ ఏడాది చివర్లో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఇటీవల ఈసీ అధికారులు ‘సర్’ చేపట్టారు. 2003 నాటి ఓటర్ల జాబితా ఆధారంగా దీన్ని నిర్వహించారు. విదేశీ అక్రమ వలసదారులను తనిఖీ చేయటం, వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించటం ‘సర్’ ప్రాథమిక లక్ష్యమని ఈసీ తెలిపింది. అయితే, బీజేపీకి లబ్ధి చేకూర్చడానికి, లక్షిత ఓటర్లను ఏరివేయడానికే ఈ ‘సర్’ను తీసుకొచ్చారని ప్రతిపక్షాలు విమర్శించాయి. దీంతో ఈ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఎన్నికల సమయంలోనే ‘సర్’ను నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఈసీని సుప్రీంకోర్టు నిలదీసింది. చట్టవిరుద్ధంగా ‘సర్’ ఉన్నట్టు తేలితే, దాన్ని రద్దు చేస్తామని హెచ్చరించింది. బీహార్‌లో ‘సర్’ ప్రక్రియ చెల్లుబాటుపై అక్టోబర్ 7న తుది వాదనలు వింటామని పేర్కొంది. ఈ కేసు విచారణ జరుగుతుండగానే.. అన్ని రాష్ట్రాల్లో ‘సర్’ను అమలు చేయడానికి ఈసీ సమాయత్తమవ్వడం చర్చనీయాంశంగా మారింది.

# భారతీయ శాటిలైట్లకు ‘బాడీగార్డులు’!


-నిరుడు మన దేశ శాటిలైట్‌కు తప్పిన ప్రమాదం
‘-ఆపరేషన్ సిందూర్’లో శాటిలైట్ల పాత్ర కీలకం
-అనూహ్య పరిణామాలను తిప్పికొట్టేందుకు భారత్ యత్నాలు

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

భూ కక్ష్యలోకి పంపిన ఉపగ్రహాలను కాపాడుకోగలిగే సామర్థ్యాన్ని మరింత పెంచుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్నది. కక్ష్యలో తిరిగే రోదసి నౌకకు ఎదురయ్యే ముప్పును గుర్తించి, తిప్పికొట్టేందుకు బాడీగార్డ్ శాటిలైట్లను అభివృద్ధి చేయాలని భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. పాకిస్థాన్‌పై మే నెలలో నిర్వహించిన ‘ఆపరేషన్ సిందూర్’లో శాటిలైట్ల పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఈ వివరాలను తెలిసిన అధికారులను ఉటంకిస్తూ ‘బ్లూమ్‌బర్గ్’ ఈ కథనాన్ని ప్రచురించింది.

**ఇవి ఎందుకంటే?**

ఇస్రోకు చెందిన ఓ ఉపగ్రహం భూమిపై నుంచి సుమారు 500-600 కి.మీ. ఎత్తులో కక్ష్యలో తిరుగుతున్నది. నిరుడు ఈ ఉపగ్రహానికి దాదాపు 1 కిలోమీటర్ దూరానికి ఓ పొరుగు దేశపు ఉపగ్రహం వచ్చింది. అయితే, పెద్ద ప్రమాదం తప్పింది. ఇస్రో శాటిలైట్ భూమిపై గల వస్తువులు, లక్ష్యాలను



మ్యాపింగ్, మానిటరింగ్ వంటి సైనికపరమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. ఉపగ్రహాలు ఒకదానికొకటి ఢీకొట్టే పరిస్థితులు ఉత్పన్నమైనపుడు, ఆ ప్రమాదాన్ని నివారించవలసి ఉంటుంది. దీనిపై ఇస్రో, అంతరిక్ష శాఖ స్పందించలేదు.

**ఉపగ్రహ రక్షణ ప్రాజెక్టు**

కక్ష్యలోకి మరిన్ని భద్రతాపరమైన శాటిలైట్లను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు 50 నిఘా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ.27 వేల కోట్లు ఖర్చవుతుంది. వీటిలో మొదటి ఉపగ్రహాన్ని వచ్చే సంవత్సరం ప్రయోగించే అవకాశం ఉంది. గడచిన ఏడు దశాబ్దాల్లో చైనా, పాకిస్థాన్‌లతో భారత్ యుద్ధం చేసింది. పాకిస్థాన్‌కు 8, భారత్‌కు దాదాపు 100, చైనాకు 930కిపైగా శాటిలైట్లు ఉన్నాయి. అంతరిక్షంలో చైనా శాటిలైట్లు పెను ముప్పుగా మారుతున్నాయని భారత్, అమెరికా అధికారులు హెచ్చరిస్తున్నారు. న్యూఢిల్లీలో జూన్‌లో నిర్వహించిన సెమినార్‌లో ఇండియన్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ మాట్లాడుతూ, చైనా శాటిలైట్ ప్రోగ్రామ్ సంఖ్యాపరంగా, ఆధునికతపరంగా కూడా వేగంగా విస్తరిస్తున్నదని చెప్పారు. దీనికి సరైన పరిష్కారాన్ని కనుగొనేందుకు భారత ప్రభుత్వం స్టార్టప్ కంపెనీలతో కలిసి పని చేస్తున్నది. ఈ చర్చలు ప్రస్తుతం ప్రారంభ దశలో ఉన్నాయి. లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్ శాటిలైట్లను ప్రయోగించాలన్న లక్ష్యంతో వీరు పని చేస్తున్నారు.

# నష్టం మాకు..పేరు కేంద్రానికా?

## జీఎస్‌టీ తగ్గింపుపై మమత ఆగ్రహం



**కోల్‌కత, ప్రజా స్వేచ్ఛ**

జీఎస్‌టీ తగ్గింపు వల్ల ఆర్థిక నష్టాన్ని రాష్ట్రాలపై పడేసి తాను మాత్రం పన్నులు తగ్గించిన ఘనతను కేంద్రం కొట్టేస్తోందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శించారు. కోల్‌కతాలో సోమవారం దుర్గా పూజను ప్రారంభించిన అనంతరం మమత మాట్లాడుతూ ప్రజలపై అదనపు జీఎస్‌టీ భారాన్ని తగ్గించాలని కోరింది ముందుగా తానేనని చెప్పారు. పతి రాష్ట్రం ఆదాయ లోటును భర్తీ చేసుకునేందుకు మార్గాలు వెతుక్కోవలసి ఉంటుందని మమత చెప్పారు. కొత్త జీఎస్‌టీ రేట్ల వల్ల పశ్చిమ బెంగాల్‌కు సుమారు 20,000 కోట్ల రెవెన్యూ నష్టం ఏర్పడగలదని ఆమె అంచనా వేశారు.

# విదేశీ విమానంలో ప్రయాణించడం మానండి

## స్వదేశీపై మోదీకి కేజ్రీవాల్ చురకలు

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**



స్వదేశీ వస్తువులే కొనుగోలు చేయాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇచ్చిన పిలుపుపై ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. స్వదేశీ వస్తువులే కొనాలని ప్రధాని మోదీ ప్రజలను అర్థించారని, కాని ఆయన ప్రయాణించే విదేశీ విమానం, ఉపయోగించే విదేశీ వస్తువుల మాటేమిటని సోమవారం ఎక్స్‌లో కేజ్రీవాల్ ప్రశ్నించారు.ముందుగా స్వదేశీ వస్తువులను ఉపయోగించడం మీరే ఎందుకు మొదలుపెట్టరు? భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న నాలుగు అమెరికన్ కంపెనీలను ఎందుకు మూసివేయరు? అంటూ కేజ్రీవాల్ నిలదీశారు.

# దాల్ సరస్సులో పాక్ క్షిపణి శిథిలాలు..

## బయటకు తీసి నిర్వీర్యం



**శ్రీనగర్ ప్రజా స్వేచ్ఛ**

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణి శిథిలాలను జమ్ముకశ్మీర్‌లోని దాల్ సరస్సులో గుర్తించారు. దీంతో ఆర్మీ సిబ్బంది వాటిని బయటకు తీశారు. సురక్షితంగా నిర్వీర్యం చేశారు. ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. దీనికి ప్రతీకారంగా మే 7న ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనిక చర్యను భారత్ చేపట్టింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడిలో సుమారు వంద మంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు.కాగా, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఆర్మీ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. భారత సైనిక బలగాలు ధీటుగా తిప్పికొట్టాయి. ఈ సందర్భంగా మే 10న శ్రీనగర్‌లోని ప్రసిద్ధ దాల్ సరస్సులో పాక్ క్షిపణులు పడ్డాయి. దీంతో పెద్ద పేలుడు శబ్దం వినిపించింది. మరోవైపు ఆదివారం దాల్ సరస్సులో సాధారణంగా నిర్వహించే చాలా లోతుగా క్లీనింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణి శిథిలాలను గుర్తించారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆర్మీ సిబ్బంది క్షిపణి శిథిలాలను బయటకు తీశారు. సురక్షిత ప్రాంతానికి తరలించి నిర్వీర్యం చేశారు. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన దాల్ సరస్సులో ఈ క్షిపణి పేలి ఉంటే పెద్ద నష్టం జరిగి ఉండేదని ఆర్మీ అధికారి తెలిపారు. క్షిపణిలోని ఒక భాగాన్ని పరిశీలన కోసం వైమానిక దళానికి అప్పగించినట్లు వెల్లడించారు.

## పైలట్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం..

(మొదటి తరువాయి)

దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో లకు నోటీసులు ఇచ్చింది.కాగా ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్ మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో అవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఆగినట్లు నివేదికలో పేర్కొంది. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని, ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది.ఏఏఐబీ ప్రాథమిక నివేదిక వెల్లడైన తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారని ఊహాజనిత వార్తలు ప్రచురితమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇలాంటి చర్యలు బాధ్యతారాహిత్యమని ఏఏఐబీ ఖండించింది. ఈ నేపథ్యంలో ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషన్‌లు దాఖలయ్యాయి. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ఫ్లైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని పిటిషనర్‌ల తరఫు న్యాయవాది కోరారు.దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఏఏఐబీ తుది నివేదికలో పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తామని ప్రశ్నించింది.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీ-తత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు- తగ్గుతాయి. టీ-వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులపై కూడా తగ్గించారు. ఔషధాలపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

### ఎల్ఎస్-6 బాంబులతో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ అటాక్..

(మొదటి తరువాయి)

కూడా ఖైబర్ ప్రావిన్సులో కౌంటర్ టెర్రరిజం కార్యకలాపాలను నిర్వహించారు. అనేక మంది పౌరులు అక్కడ ఆ దాడుల్లో ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. పాకిస్థాన్‌లో ఇటీవల ఉగ్రవాద కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. పాకిస్థాన్ ఇన్‌స్టిటయూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూర్టీ స్టడీస్ నివేదిక ప్రకారం ఉగ్ర దాడులు 42 శాతం పెరిగాయి. జనవరి నుంచి ఇప్పటి వరకు 74 సార్లు ఉగ్రదాడి జరిగినట్లు డేటా చెబుతున్నారు. వాటిల్లో 90 మంది మరణించారు. అయితే ఉగ్రవాద ప్రభావిత ప్రావిన్సుల్లో ఖైబర్ ఫక్తున్‌ఖ్వా మొదటి స్థానంలో, బలోచిస్తాన్ రెండో స్థానంలో ఉన్నాయి.

## జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

(మొదటి తరువాయి)

విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు- సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు కూల్చండి

(మొదటి తరువాయి)

ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్ల అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.
కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటున్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు.

# రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ

(మొదటి తరువాయి)

శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులువేగవంతంచేయాలని సూచించారు.



రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై సెం ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్రవేయాని సీఎం కోరారు...భారత్ ఫ్యూచర్సిటీ-అమరావతి-మచిలీపట్నం 12వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యూచర్ సిటీ-లో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానులమధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకురవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్-విజయవాడల మధ్య 70కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు- సరకురవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంతరద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలనిపేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోతక్షణమేరంగంలోకి దిగి పీఎంగతిశక్తి లేదా మరేపథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు- అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటు-ందని.. లాభసాటిమార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో రావిర్యాల-మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలందేవస్థానం, శ్రీశైలంరిజర్వాయర్, -టైగర్ ఫారెస్ నేపథ్యంలోహైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారిలోమర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్-మంచిర్యాల-నాగ్‌పూర్ నూతనరహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163జి), ఆర్మూర్- జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563), మహబూబ్‌నగర్-మరికల్-దియోసుగూర్ (ఎన్‌హెచ్-167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయనికలెక్టర్లుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదలచేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులుత్వరగాచేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లనుహెచ్చరించారు. భూ సేకరణలోఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడంసరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు- కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలనికలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలోఅలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు- వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలనిసీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ- అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ఎలాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్స్ లేకపోవడంతోఅనుమతులుఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలోఅవసరమైనవ్యయంభరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలోచొరవ చూపి అటవీఅనుమతుల పక్రియను త్వరగా పూర్తి చేయాలనిపీసీసీఎఫ్డాక్టర్సువర్ణకు సీఎం సూచించారు. తమకార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## నగరంలో మరోమారు కుంభవృష్టి

(మొదటి తరువాయి)

బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హైటెక్ సిటీ, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25,

## మూడు విడ తల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు!

(మొదటి తరువాయి)

అప్పటిలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సంస్కరణలు వివాదాస్పదయ్యాయి. సుమారు 65 లక్ష మందికిపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితా ప్రకటించనుంది. అయితే ఈసీ చర్యలపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తుది జాబితా చట్టవ్యతిరేకంగా ఉన్నట్లయితే మొత్తం ఓటరు లిస్టును రద్దు చేస్తామని స్పష్టం చేసింది.కాగా, 2020లో కూడా బీహార్ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. మొత్తం 243 స్థానాల్లో అక్టోబర్ 28న 71 చోట్ల, నవంబర్ 3న 94 సీట్లలో, నవంబర్ 7న 78 స్థానాల్లో పోలింగ్ నిర్వహించారు. ఫలితాలను నవంబర్ 10న వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగా, ఆర్జేడీ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రతిపక్షానికే పరిమితమైంది.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మన ఇండ్లను కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లే..

(మొదటి తరువాయి)

రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి సైతం హైడ్రా పేరుతో వస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన ఇళ్లు కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లేనన్నారు. బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేశారని.. కాంగ్రెస్ కూల్చిన ఇళ్లను మళ్లీ కట్టించి ఇచ్చే బాధ్యత నాదేనన్నారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇండ్లపైకే వెళుందని.. పెద్దల ఇండ్లకు వెళ్లదని విమర్శించారు. సీఎం సోదరుడు, మంత్రులు పొంగులేటి, వివేక్ వంటి వారు.. ప్రభుత్వ స్థలాల్లో, చెరువులపైన ఇండ్లు కట్టుకున్నా హైడ్రా కూల్చివేయలేదన్నారు.

**దొంగను దొంగ లెక్క చూడక మరెలా చూస్తారు..?**

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులోనే వివేక్, పొంగులేటి, కేవీపీ ఇండ్లు ఉన్నాయని తెలిపారు. శని, ఆదివారాలుల వచ్చాయంటేనే పేద ఇండ్లను హైడ్రా కూల్చివేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌ను కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని.. 42 ఫ్లైఓవర్లు కట్టామన్నారు. రాహుల్ గాంధీకి హైడ్రా కూల్చివేతలు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏవీ కనపడవని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి జెండా కాంగ్రెస్ అయినా.. ఎజెండా బీజేపీదేనని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ ఒక్కటేనని.. మతాల మధ్య చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఒక్క పంచాయితీ కూడా లేదని.. పదేళ్లు జోర్దార్‌గా నడిచిన పాలన ఇప్పుడు ఆగమైందన్నారు. కేసీఆర్ రూ.లక్ష ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తామన్నారని.. ఇచ్చారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అప్పుడు ఎక్కడా పుడ్తలేదని ఏ ముఖ్యమంత్రి అయినా అంటారా? అని నిలదీశారు. రాష్ట్రానికి సీఎం అయి ఉండీ ఇలా మాట్లాడుతారా? దొంగను దొంగ లెక్క చూడక మరెలా చేస్తారని ప్రశ్నించారు. ఎంతో మంది సీఎంలను చూశామని.. ఇలాంటి సీఎంను ఎక్కడా చూడలేదన్నారు.

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

(మొదటి తరువాయి)

కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు- బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# సంపాదకీయం

## తెలంగాణ పూల జాతర !



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకులు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహరకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు. ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మీ దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మీ స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు.

# కీలక ప్రకటన చేయనున్న డోనాల్డ్ ట్రంప్!




**న్యూయార్క్ ప్రజా స్వేచ్ఛ**
డోనాల్డ్ ట్రంప్ సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. నొప్పి నివారణకు వాడే టైలినాల్ ట్యాబ్లెట్ల వినియోగంపై ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకుంటారని అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రెగ్నెంట్ మహిళలు టైలినాల్ ట్యాబ్లెట్ల వాడకం గురించి ట్రంప్ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. కేవలం తీవ్ర జ్వరం ఉన్న సమయంలోనే మాత్రమే టైలినాల్ మాత్రలను వాడాలని ట్రంప్ సూచన చేసే అవకాశం ఉన్నది. టైలినాల్‌ను ఇతర దేశాల్లో పారాసిటమాల్ మందుతో పోల్చుతారు. ఆదివారం జరిగిన ఛార్లీ కిర్క్ జ్ఞాపకార్థ సమావేశంలో మాట్లాడుతూ ఆటిజం గురించి కీలక ప్రకటన చేయనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. దీంతో ఆయన టైలినాల్ వినియోగంపై ప్రకటన చేస్తారని అమెరికా మీడియా అంచనా వేస్తున్నది. టైలినాల్‌కు ఆటిజంకు సంబంధం ఉన్నట్లు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కానీ ఆ డ్రగ్ వల్ల ఆటిజం వస్తుందనడానికి ఆధారాలు లేవని కొందరు నిపుణులు అంటున్నారు. పెయిన్ రిలీఫ్‌కు టైలినాల్ పాపులర్ బ్రాండ్. అమెరికా, కెనడాతో ఉత్తర అమెరికా దేశాల్లో ఈ డ్రగ్‌ను ఎక్కువగా వాడుతుంటారు. దీంట్లో ప్రధానంగా అసిటమినోఫిన్ ఉంటుంది. దీన్నే ఇతర దేశాల్లో పారసిటమాల్‌గా పిలుస్తారు. టైలినాల్ మందును కెన్‌వ్యూ సంస్థ ఉత్పత్తి చేస్తున్నది. అయితే టైలినాల్‌తో ప్రెగ్నెంట్ మహిళల్లో ఎటువంటి సమస్యలు లేవని మాత్రం ఆ సంస్థ చెబుతున్నది. కానీ ట్రంప్ ఎటువంటి నిర్ణయాన్ని వ్యక్తం చేశారో వేచి చూడాల్సిందే.

# ఆ వీడియోలు చూడటం ఆపండి సార్.

. కేజ్రీవాల్‌పై ఢిల్లీ సీఎం రేఖాగుప్తా సెటైర్స్



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ .. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా మాట్లాడుతున్నట్టుగా ఉన్న ఓ ఏఐ వీడియో ను షేర్‌చేస్తూ 'సీఎం ఏం మాట్లాడుతున్నారు..' అనే క్యాప్షన్‌తో పోస్టు పెట్టారు. దాంతో కేజ్రీవాల్‌పై రేఖాగుప్తా సెటైర్‌లు వేశారు. కేజ్రీవాల్ తన రీల్స్ చూడటం ఆపేయాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ వీడియోలో.. '70 ఏళ్లపాటు కాంగ్రెస్ ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడినంత కాలం అంతా బాగానే ఉంది. ఇప్పుడు మేం చేస్తే మాత్రం వారు బాధపడుతున్నారు. వారు విజయం సాధిస్తే ప్రజాతీర్పు అంటారు. మేం గెలుపొందితే ఈవీఎంలు హ్యాక్ అయ్యాయని ఆరోపిస్తారు. రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూనే ఉంటారు' అని సీఎం రేఖాగుప్తా చెబుతున్నట్టుగా ఉంది. ఆ వీడియో క్లిప్‌ను 'సీఎం ఏం మాట్లాడుతున్నారు..?' అనే క్యాప్షన్‌తో కేజ్రీవాల్ షేర్ చేశారు. దాంతో అదొక ఎడిటెడ్ వీడియో అని బీజేపీ ఇప్పటికే తోసిపుచ్చింది. తాజాగా అదే వీడియోపై రేఖాగుప్తా స్పందించారు. 'కేజ్రీవాల్ సార్.. నాకు సంబంధించిన రీల్స్ చూడటం తగ్గించుకోవాలి. మేడమ్ ఏం చెప్పారో.. ఏం చెప్పలేదో..? తెలుసుకునేందుకు మీరు ఉరోజంతా నా రీల్స్ చూస్తున్నట్టుంది. మీరు నిజంగా దృష్టి పెట్టాలనుకుంటే వరదలతో ఇబ్బందిపడిన పంజాబ్ ప్రజలపై పెట్టండి. ఆయన బాధితుల దగ్గరకు వెళ్లినట్లు నాకైతే కనిపించలేదు' అని సెటైర్‌లు వేశారు.

# అంతరిక్షంలో రష్యా యుద్ధం.


-పాశ్చాత్య దేశాల శాటిలైట్లపై లేజర్ దాడులు
-ఫ్రెంచ్ మేజర్ జనరల్ విన్సెంట్ చుస్సియూ హెచ్చరిక



**పారిస్ ప్రజా స్వేచ్ఛ**
రష్యా దాడులు అంతరిక్షంలో పెరిగినట్లు ఫ్రెంచ్ మేజర్ జనరల్ విన్సెంట్ చుస్సియూ పాశ్చాత్య దేశాలను హెచ్చరించారు. శాటిలైట్లకు అంతరాయాలు కలిగించడం కోసం రష్యా రకరకాల పద్ధతులను పాటిస్తున్నదన్నారు. జామింగ్, లేజర్స్, సైబర్ దాడులు వంటివి సర్వ సాధారణ విషయంగా మారిపోయాయని తెలిపారు. 'రాయిటర్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, అంతరిక్షం పూర్తి స్థాయి యుద్ధ క్షేత్రంగా మారిందని చెప్పారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం విస్తృత స్థాయికి చేరినప్పటి నుంచి పాశ్చాత్య దేశాల శాటిలైట్లపై రష్యా దాడులు పెరిగాయన్నారు. 'ఆర్బిటాల్ టుడే' వెల్లడించిన వివరాల ప్రకారం, రష్యన్, పాశ్చాత్య దేశాల శాటిలైట్స్ ఒకదానికొకటి చేరువగా రావడం అత్యంత సాధారణ విషయంగా మారింది. రష్యా వల్ల ఎదురవుతున్న ముప్పు గురించి ప్రపంచ దేశాలను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ హెచ్చరిస్తున్నాయి.

# ల్యాండింగ్ గేర్‌లో దాక్కొని ఢిల్లీకి అఫ్గాన్ బాలుడు!

అదే విమానంలో వెనక్కి



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
విమానం చక్రాల వద్ద ఉండే ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్ లోపల దాక్కుని ఓ అఫ్గానిస్థాన్ బాలుడు(13) ఆదివారం కాబుల్ నుంచి ఢిల్లీ చేరుకున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన వెంటనే ఆ బాలుడిని అఫ్గాన్‌కు పంపించి వేసినట్లు సోమవారం అధికారులు వెల్లడించారు. ఉదయం నంబర్ ఆర్‌క్యూ-4401 విమానం చుట్టూ తిరుగుతున్న ఓ బాలుడిని గుర్తించిన కేఏఎం ఎయిర్‌లైన్స్ అధికారులు వెంటనే సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. ఆ విమానం ల్యాండింగ్ అయి అప్పటికి అరగంట మాత్రమే అయింది. విమానంలోని వెనుక సెంట్రల్ ల్యాండింగ్ గేర్ కంపార్ట్‌మెంట్ లోపల దాక్కుని తాను ప్రయాణించినట్లు ఆ బాలుడు వెల్లడించాడు.

# గదిలో బంధించి.. పాముని వదిలి


కట్నం కోసం అత్తింటి వారు దారుణం



**కాన్పూర్ ప్రజా స్వేచ్ఛ**
కట్నం కోసం అత్తింటి వారు కోడలిపై దారుణానికి పాల్పడ్డారు. ఆమెను గదిలో బంధించి అందులోకి పామును వదిలారు. ఈ ఘటన యూపీలోని కాన్పూర్ జిల్లాలో చోటుచేసుకుంది. రేష్మా వివాహం 2021లో షానవాజ్‌తో జరిగింది. పెండ్లయినప్పటి నుంచి వారు కట్నం కోసం వేధించేవారు. ఇటీవల రేష్మా కుటుంబం వారికి రూ.1.5 లక్షలు ఇచ్చారు. దీనికి సంతృప్తి పడని అత్తింటి వారు ఈ నెల 18న ఆమెను గదిలో బంధించి గదిలోకి విష సర్పాన్ని వదిలారు. అది కాలిపై కాటేయడంతో ఆమె అరిచింది. దీంతో తలుపులు తెరిచిన అత్తింటి వారు నవ్వుతూ ఆమెను చూశారే తప్ప దవాఖానకు తీసుకు వెళ్లలేదు. బాధితురాలు ఎలాగోలా తన సోదరికి ఫోన్ చేయడంతో ఆమె వచ్చి రేష్మాను దవాఖానకు తరలించడంతో ప్రాణాలతో బయటపడింది. భర్తతో పాటు అత్తింటి వారిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఎంపీ భార్య..

**డిజిటల్ అరెస్ట్ పేరుతో**
**రూ.14 లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు**



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**
ఈ మధ్యకాలంలో 'డిజిటల్ అరెస్ట్ బాధితుల సంఖ్య పెరిగిపోతున్నది. అమాయకులే కాదు, చదువుకున్న వాళ్లు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులూ సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. తాజాగా కర్ణాటక కు చెందిన ఓ ఎంపీ భార్య కూడా నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నారు. సైబర్ నేరగాళ్లు ఆమెను బెదిరించి రూ.14 లక్షలు దోచుకున్నారు. ముంబై సైబర్ డిపార్ట్‌మెంట్ అధికారినంటూ చిక్కబళ్లాపూర్ ఎంపీ కే సుధాకర్ భార్య ప్రీతికి ఓ వ్యక్తి కాల్ చేశాడు. సద్బుత్‌ఖాన్ అనే వ్యక్తి ఆమె పత్రాలు ఉపయోగించి, క్రెడిట్ కార్డ్ పొందాడని ఆ కాలర్ పేర్కొన్నాడు. దాంతో చట్టవిరుద్ధమైన లావాదేవీలు చేశాడని బెదిరించాడు. తాము సద్బుత్‌ఖాన్‌ను అరెస్టు చేశామని, అతడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మీ పేరు చెప్పాడని ప్రీతిని భయపెట్టాడు. డాక్యుమెంట్లు ధ్రువీకరించేందుకు వీడియో కాల్ చేయాలని, లేకపోతే అన్ని ఖాతాలను నిలిపివేస్తామని బెదిరించాడు. తాము చెప్పినట్లు చేస్తే ఎలాంటి సమస్య ఉండదని, రూ.14 లక్షలు పంపించాలని ఆ కేటుగాడు ఆమెను ఒప్పించాడు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ఆ డబ్బును మళ్లీ రీఫండ్ చేస్తామని చెప్పాడు. అతడి మాట విని డబ్బు పంపగానే కాల్ కట్ అయ్యింది. ఆ తర్వాత తాను మోసపోయినట్లు గ్రహించిన ప్రీతి.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆగస్టు 26న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే బాధితురాలి ఫిర్యాదుతో వేగంగా స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు ప్రీతి పోగొట్టుకున్న డబ్బును రికవరీ చేశారు. వెంటనే నిందితుల ఖాతాను ఫ్రీజ్ చేసి, ఆర్బీఐ అనుమతితో బాధితురాలి ఖాతాలో రీఫండ్ చేశారు.

## పటేల్ గూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ**
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం 5 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక శాసనసభ్యులుగూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారుపటేల్ గూడ గ్రామ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.అభివృద్ధికి ప్రతీకగా పటేల్ గూడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారుహాజరైన మాజీ ఎంపీపీ దేవానందం,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్లోకా ది గ్లోబల్ స్కూల్లో బెల్టులను అందజేసిన అంజన శ్రీ






**ప్రజా స్వేచ్ఛ**
**నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
యోధ గోజ్జోరియో స్పోర్ట్స్ కరాటడుఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్లోక ది గ్లోబల్ స్కూల్ నాగోల్ లో కరాటే విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించబడింది ఇందులో భాగంగా సుమారు 100 మందిపిల్లలు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ చేసిన శ్లోక స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజన శ్రీ పిల్లలకు బెల్టులను అందజేశారు ఇందులో భాగంగా అతను పిల్లలు చదువులతో పాటు ఇలాంటి క్రీడా స్ఫూర్తిగా అందరిలో ఉండాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జి విట్టల్ గ్రాండ్ మాస్టర్ మాస్టర్స్ పీఎం రాము టి శ్రీనివాస్ వి రాజశేఖర్ బి రాము ఏ సతీష్ కె అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అల్మాస్ గూడ గ్లోబల్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు




**ప్రజా స్వేచ్ఛ అల్మాస్ గూడ**
అల్మాస్ గూడ శ్లోకాది గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకను చైర్మన్ పి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథి హాజరయ్యారు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి అంజన శ్రీ వైస్ ప్రిన్సిపల్ నరేష్ తో పాటు ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు రంగురంగుల పూలతో విద్యార్థులు అందంగా అలక అలంకరించిన బతుకమ్మను ప్రదర్శించగా సంప్రదాయ పాటలు, నృత్యాలు నిర్వహించారు పండుగ వాతావరణంలో విద్యార్థులు ఆనందంగా పాల్గొని తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు ఈ సందర్భంగా చైర్మన్ పి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడం ముఖ్యమని అలాంటి ఉత్సవాలు వారసత్వాన్ని కాపాడేందుకు ఉపయోగపడతాయని అన్నారు ప్రిన్సిపల్ అండ్ శ్రీ మరియు వైస్ ప్రిన్సిపల్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల చురుకైన పాల్గొనడం ప్రశంసనీయం అని పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి అభిమాని శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న తడక జగదీశ్వర్ గుప్తా



**ప్రజా స్వేచ్ఛ**
**హైదరాబాద్ ప్రతినిధి**
కేపిహెచ్బిలో వైఎస్ఆర్సిపి అభిమాని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మరియు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా వైయస్సార్సీపి అధికార ప్రతినిధులు ఆర్య శ్యామల కారుమూరి వెంకట్ రెడ్డి త్రిపురాంతకం ఎంపీటీసీ సృజన సునీల్ రెడ్డి వైయస్సార్ అభిమానులు వైఎస్ఆర్సిపి నాయకులు 100 మంది తో

# వీధి వ్యాపారులకు ప్రత్యేక జోన్లు

**విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన**
**నగర స్వచ్ఛతలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు**
**ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



హైదరాబాద్
తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను ప్రజల మౌలిక వసతులకు నిలువుటద్దం పట్టే గ్లోబల్ సిటీకి చిరునామాగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మానవ జీవన ప్రమాణాలకు కొలమానమైన విద్య, వైద్యం, రవాణా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధి ప్రతిపాదనలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధి కోసం ఐదు ప్రధాన అంశాలుగా విభజించి, మొత్తం 111 ప్రతిపాదనలను సిద్ధం చేసినట్టు స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. వీధుల ఆధునీకరణ, సుందరీకరణ పనుల నిర్వహణ, అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది కుటుంబాలు నగరానికి వలస వస్తున్నాయని అన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ప్రాథమిక విద్యను అందరికీ అందించే సంస్కరణలు ముందుగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కాలేజీలన్నింటినీ గుర్తించాలన్నారు. నర్సరీ నుంచి నాల్గో తరగతి వరకు, ఐదో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు, తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు మూడు కేటగిరీలుగా నాణ్యమైన విద్యను అందరికీ అందించాలన్నారు. పేదలందరికీ తక్షణ వైద్య సాయం అందుబాటులో ఉండేలా ప్రత్యేక క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులను హెచ్చరించారు. కోర్ అర్బన్ సిటీలో ఒక్క ప్రభుత్వ ఆఫీస్ కూడా అద్దె భవనాల్లో ఉండేందుకు వీల్లేదనీ, సొంత భవనం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రసాయన శాస్త్రంలో హరి గంగాధర్ కు పీహెచ్ డీ



**పటాన్ చేరు ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి కోట్ని హరి గంగాధర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు.క్యాన్సర్ నిరోధక ఏజెంట్లను లక్ష్యంగా చేసుకుని ఎపిడెర్మల్ గ్రోత్ ఫ్యాక్టర్ రిసెప్టర్ గా కొన్ని కొత్త ఫ్యూజ్డ్ హెటెరోసైక్లిక్ హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ'పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధన ఔషధ రసాయన శాస్త్రం, క్యాన్సర్ పరిశోధనలకు గణనీయంగా తోడ్పడుతుందన్నారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్నాప్రగడ రత్నమాల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారుడాక్టర్ గంగాధర్ సిద్ధాంతం నూతన సమ్మేళనాల నిర్మాణాత్మక ప్రాముఖ్యత, సంశ్లేషణ, రసాయన చర్య, జీవసంబంధ కార్యకలాపాలను నొక్కి చెప్పడం ద్వారా హెటెరోసైక్లిక్ కెమిస్ట్రీ రంగాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు.ఫార్మాకోఫోర్ హైబ్రిడైజేషన్ విధానం ద్వారా రూపొందించబడిన కౌమరిన్-థియోజోలిడిన్-2,4-డయోన్-పైరజోల్ హైబ్రిడ్లు,4-అజైండోల్-వాఫ్రోలిన్-1,3,4-ఆక్సాడియాజోల్ కంజుగేట్లు,కౌమరిన్-పైపెరాజైన్-1,2,3-ట్రయాజోల్ హైబ్రిడ్లకు సమర్థవంతమైన సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఈ అధ్యయనం దృష్టి సారించిందన్నారు. ఈ నూతన అణువులలో చాలావరకు అద్భుతమైన క్యాన్సర్ నిరోధక చర్య, శక్తివంతమైన EGFR లక్ష్య లక్షణాలను ఇన్ విట్రోలో ప్రదర్శించాయని, భవిష్యత్తు చికిత్సా ఏజెంట్లుగా పనిచేస్తాయని తెలియజేశారు ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం,పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు డాక్టర్ హరి గంగాధర్ను అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ ప్రారంభం.

-రెవెన్యూ,సర్వే,ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
-తొమ్మిది రోజుల ఉత్సవాలు భక్తి,శ్రద్ధల తో కొనసాగాలి
-బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





**సంగారెడ్డి ప్రజా స్వేచ్ఛ**
మహిళలందరూ బతుకమ్మను ఆడి,పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక సాంప్రదాయ ఉత్సవం బతుకమ్మ పండుగనుజిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు.మొదటి రోజు ఉత్సవాలను రెవెన్యూ,సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా సబ్ కలెక్టర్ ఉమా హారతి,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు.ఈ సందర్భముగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ ను గ్రామాలు,పట్టణాలలో మహిళలు,ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారుమహిళలు సాంప్రదాయ గాపూలతో అలంకరించిన బతుకమ్మను గౌరమ్మ కు అర్పిస్తూ కొలుస్తారుప్రతి గ్రామంలో,ప్రతి పట్టణంలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మను ఉత్సాహంతో ఆడుతూ పాటలతో పూజిస్తారు.ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక గుర్తుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. తొమ్మిది రోజుల పాటు దైవభక్తి,ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని, అందరూ సంతోషంగా ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.కలెక్టర్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్,పి డి ఐ సి డి ఎస్ లలితకుమారి,రెవెన్యూ,సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ప్రజావాణికి 65 ఫిర్యాదులు

## వెంటనే పరిష్కరించాలంటూ సూచన



**మెదక్ జిల్లా ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లాలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు అందాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేశ్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అధికారులకు వినవించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను పెండింగ్‌లో లేకుండా, వేగంగా పరిష్కరించాల్సిందిగా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చందానగర్ సర్కిల్ ప్రజావాణి లో 14 పిర్యాదులు




**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
ప్రభుత్వం ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో సోమ వారం రోజున చందానగర్ సర్కిల్ లో మొత్తం 14 పిర్యాదులు వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తెలిపారు. ఇందులో పట్టణ ప్రణాళిక :- 7, రెవెన్యూ విభాగం :- 0,ఆరోగ్యం & పారిశుధ్యం:- 1,యుసిడి విభాగం :- 0, ఇంజనీరింగ్ విభాగం :6,యుబిడి :0, ఎలక్ట్రికల్ :0,అన్ని విభాగాల్లో ఫిర్యాదులు అందాయనీ వాటన్నిటిని పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# దీప్తిశ్రీనగర్ లో వ్యర్థాలను తొలగించి,కాలనీ రోడ్డులను పరిశుభ్రంగా ఉంచండి

## జిహెచ్ఎంసి అధికారులను కోరిన కాలనీవాసులు



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
దీప్తిశ్రీనగర్ కాలనీలో పార్క్ రోడ్డు లో ప్రతి అదివారం కూరగాయల మార్కెట్ జరుగుతుంది కూరగాయల మార్కెట్ నిర్వహించిన తర్వాత కూరగాయల అమ్మేవారు మిగిలిన,కుళ్ళి పోయిన కూరగాయలను, వ్యర్థాలను అలాగే రోడ్డుపైన ఇష్టం వచ్చినట్టు పడే సి వెళ్తారు తర్వాత జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు కూరగాయల వ్యర్థాలను తొలగించడం లేదు,ఈ విధంగా ఆ వ్యర్థాలు కుళ్ళిపోయి కాలనీవాసులకు రోడ్డుపైన నడిచే పాదాచారులకు వ్యర్థాల వల్ల వచ్చిన దుర్వాసన పీల్చుకోవడం వల్ల కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు.అలాగే ఆ రోడ్డుపై మార్కెట్ నిర్వహించడం వల్ల ఇప్పుడు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా మారింది. వాతావరణ కాలుష్యం,తో పదార్థాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు.ఈ నేపథ్యంలో ప్రజలు కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను కాలనీవాసులు కోరడం జరిగింది.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి ప్రసాదం ను అందించిన ఉదయ్ కిరణ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ**
మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్,కేవీరావు,రెవిన్యూ,హౌసింగ్,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అత్యంత భక్తి,మర్యాద పూర్వకంగా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం వెంకటేశ్వర స్వామివారి దివ్య ఫోటోను కె.వి.రావు, యలమంచి ఉదయ్ కిరణ్ లు కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి లకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తల్లిదండ్రుల విగ్రహాలకి నివాళులర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ**
**వనపర్తి జిల్లా ప్రతినిధి.**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మాజీ మంత్రి వర్యులు వి.శ్రీనివాస్ గౌడ్ తల్లిదండ్రులైన తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు విశ్రాంత ఉపాధ్యయులు కీ" శే" నారాయణ గౌడ్,మాతృమూర్తి కీ" శే" వి.శాంతమ్మ గౌడ్ విగ్రహాలకి పులమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

# భారీ వర్షాలకు నీట మునిగిన బంజారా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

## బాధితులకు తక్షణ సాయం కింద 20,000,భోజన సౌకర్యం కల్పించాలి





**ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
భారీ వర్షాలకు హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ పూర్తిగా నీట మునగడం జరిగింది. దానిలో భాగంగా సోమవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉదయం నుంచి అన్ని విభాగాల అధికారులను సమన్వయ పరచుకుంటూ బాధితులకు తక్షణసాయం క్రింద 20,000 రూపాయలు ఇవ్వాలని అలాగే వారికి భోజన సౌకర్యం కల్పించాలని తెలిపారుఇంజపూర్ నుండి వచ్చే వరదనీటి ప్రవాహం వల్లే ఇట్టి బంజారబస్తీ మునిగిపోయిందిఅన్నారు.నూతన ట్రంక్ లైన్ అతి త్వరలోనే ప్రారంభం కావడం జరుగుతుంది అని అట్టి పనులు సకాలంలో పూర్తి అయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,గుడాల మల్లేష్,భాస్కర్ సాగర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**మెట్‌పల్లి ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సొంత సోదరుడు కూన గంగాధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం రోజు వారి నివాసంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్, శంకర్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ పండుగ సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు

## ఎమ్మెల్యే జిఎంఆర్ జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష



**ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈనెల 29న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకీ చెరువు,తిమ్మక్క చెరువు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం,తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయడంతో పాటు విద్యుత్ లైట్లు,బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారుఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్,డిఈ కృష్ణ వేణి,ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు,


# ప్రగతి ఎంక్లెవ్,నీలిమ హైట్స్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిది**
మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని నీలిమ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి.ప్రతి మహిళా ప్రత్యేక వస్త్రధారణలో ఆకట్టుకున్నారు.ప్రత్యేకించి, తెలంగాణ,ఆంధ్ర అనే భేదభావం లేకుండా,ఇది అందరి పండుగ అనే విధంగా ఆటపాటలతో బతుకమ్మ తొలి రోజును ఎంతో వైభవంగా జరుపుకున్నారు.ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో ఆనందం,ఐక్యం, సంపద నింపాలని నీలిమ హైట్స్ నివాసితులు ఘనంగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కు చెందిన మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చక్కర ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి కాంగ్రెస్ స్పష్టత ఉంది

## మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ**
చక్కర ఫ్యాక్టరీలను పున ప్రారంభించడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత ఉందని రానున్న రోజుల్లో ఫ్యాక్టరీని పున ప్రారంభిస్తామని బకాయి ఉన్నటువంటి 170 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. చక్కెర ఫ్యాక్టరీల పరిశీలనకు ఈనెల 26న రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రెటరీ మరియు ఉన్నతాధికారులు వస్తున్నారని వారు అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చక్కర ఫ్యాక్టరీలను పున ప్రారంభించడానికి రాష్ట్ర కమిటీ నేతృత్వంలో రైతులతో నేరుగా మాట్లాడడానికి రానున్న రోజుల్లో పంటను ఎలా సాగు చేయాలని అనుకూలమయ్యేటువంటి పరిస్థితులను అధ్యయనం చేయడానికి వారు వస్తున్నారని దీనికి రైతులంతా సహకరించి ప్రతిపక్షాలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, తుమ్మలపల్లి రాంప్రసాద్, ముఖిమ్ షేక్ మహ్మద్, జాకీర్, కొమ్ముల సంతోష్ రెడ్డి, జీవన్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన బీసీ బిడ్డ.



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి నిదర్శనం నూతి ప్రణతి విషయంలో నిజమైంది. ఓపెన్ క్యాటగిరీలో ఎంబిబిఎస్ సాధించి ఆనందంలో ముంచింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నూతి చలపతి మాట్లాడుతూ తాను డాక్టర్ కావాలన,, నే దేయంతో ఎంతగానో కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీట్ సాధించిన కూతురు పట్ల ఆయన ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఓపెన్ క్యాటగిరీలో ఆర్ వి ఎం మెడికల్ కాలేజీలో సీటు సాధించడం మామూలు విషయం కాదు. కానీ ప్రణతి పుట్టుకతోనే మంచి అవలక్షనాలు ఉండటంతో ఈ సీటు కైవసం చేస్తుందని ఆమె తోటి మిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తుంది. ప్రణతి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ముదిరాజ్ సమాజం అభిప్రాయపడింది.

## బిజినెస్

# ఆకాశమే హద్దుగా పుత్తడి

**-రూ.2,200 పెరిగిన పదిగ్రాముల ధర**
**-రూ.1.16 లక్షలకు చేరుకున్న విలువ**



**న్యూఢిల్లీ,**
బంగారం భగ..భగ మండుతున్నది. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి సోమవారం మరో ఉన్నత శిఖరాలను అధిరోహించింది. పాలసీ నిర్ణయాలపై అమెరికా ఫెడరల్ రిజర్వు అధికారి కీలక వ్యాఖ్యలపై పెట్టుబడిదారులు వేచి చూసేదోరణి అవలంభించారు. ఫలితంగా గ్లోబల్ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు మరో రికార్డును సృష్టించాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర మరో రూ.2,200 ఎగబాకి రూ.1,16,200 పలికింది. అంతకుముందు ఇది రూ.1.14 లక్షలుగా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగి పుత్తడి ధర రూ.2,150 ఎగబాకి రూ.1,15,650కి చేరుకున్నది. గ్లోబల్ మార్కెట్లో బుల్లిష్ ట్రెండ్ కారణంతో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి ఎగబాకాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో బంగారం ధర రూ.37,250 లేదా 47.18 శాతం పెరిగింది. డిసెంబర్ 31, 2024న రూ.78,950గా ఉన్న గోల్డ్ ధర ప్రస్తుతం రూ.1.16 లక్షలు దాటింది.

**రికార్డుస్థాయికి వెండి**
బంగారంతోపాటు వెండి కూడా చారిత్రక గరిష్ఠ స్థాయిని తాకింది. కిలో వెండి ఏకంగా రూ.4,380 ఎగబాకి రూ.1,36,380కి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.1.32 లక్షలుగా ఉన్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి పెద్దగా కొనుగోళ్లు లేకపోయినప్పటికీ అంతర్జాతీయంగా భారీగా పుంజుకోవడం వల్లనే దేశీయంగా రికార్డు స్థాయికి ఎగబాకిందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుత ఏడాది ఇప్పటి వరకు కిలో వెండి రూ.46,680 లేదా 52.04 శాతం ఎగబాకింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధర పుంజుకుంటున్నది. ఔన్స్ గోల్డ్ ధర ఒక్క శాతం ఎగబాకి 3,728.43 డాలర్లకు చేరుకోగా, వెండి 43.61 డాలర్లకు ఎగబకాఇంది.

# పతనమైన స్టాక్ మార్కెట్లు..!

## కుప్పకూలిన ఐటీ స్టాక్స్..!

**న్యూఢిల్లీ,**
భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ట్రంప్ కొత్త వీసా విధానం నేపథ్యంలో మార్కెట్లు పతనమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బీ వీసా వన్ టైమ్ ఫీజును సుమారు రూ.88లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దాంతో ఐటీ దిగ్గజాల స్టాక్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 82,151.07 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ మార్కెట్లు కోలుకోలేదు. ముఖ్యంగా ఐటీ షేర్లు భారీగా పతనమయ్యాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, కోఫోర్జ్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. ఇంట్రాడేలో 82,583.16 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,997.29 పాయింట్ల వరకు పతనమైంది. చివరకు 466.26 పాయింట్లు పతనమై.. 82,159.97 వద్ద



స్థిరపడింది. నిఫ్టీ సైతం 124.70 పాయింట్లు తగ్గి 25,202.35 వద్ద ముగిసింది. దాదాపు 1,715 షేర్లు లాభపడగా.. 2,467 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం పడిపోయాయి. ఐటీ ఇండెక్స్ 2.7 శాతం, ఫార్మా 1.2 శాతం పతనం కాగా.. పవర్ ఇండెక్స్ 1.6 శాతం, చమురు, గ్యాస్ ఇండెక్స్ 0.4 శాతం, మెటల్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి.నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన షేర్లలో టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, సిప్లా ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ట్రంప్ పాలసీ విధానంతో అనిశ్చితి నెలకొన్నది. హెచ్1బీ వీసా విధానం కీలకం. భారతీయ ఐటీ కంపెనీలకు యూఎస్ చాలా కీలకం. ఈ కంపెనీలు తమ ఆదాయంలో ఎక్కువ భాగం యూఎస్ మార్కెట్ నుంచే వస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగులను యూఎస్ మార్కెట్‌లో ఆన్ సైట్‌లో చేసేందుకు పంపుతుంటాయి. దీనికి హెచ్1బీ వీసాలు అవసరం. ట్రంప్ ఈ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలే ఈ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే కొత్త ఫీజు వర్తిస్తుందని.. ఇప్పటికే ఉన్న వీసాదారులకు కాదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. యూఎస్‌లోకి తిరిగి ప్రవేశించేందుకు అదనపు ఫీజులు ఉండవని.. ఇది ఐటీ కంపెనీలకు నష్టాలను పరిమితం చేస్తుంది. కానీ కంపెనీలు ఈ భారాన్ని క్లయింట్లకు బదిలీ చేయగలవా? అనేది అనిశ్చితి ఉన్నది. అయితే, శుక్రవారం భారత మార్కెట్లు ముగిసిన వెంటనే ట్రంప్ కొత్త వీసా విధానాన్ని ప్రకటించారు. ఆ తర్వాత సోమవారం మార్కెట్లు ప్రారంభం కాగానే ఐటీ స్టాక్ భారీగా పతనమయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఊహించినట్లుగానే ఐటీ స్టాక్స్ భారీగా పడిపోయాయి.

# రెడీమేడ్ వస్త్రాల ధరల తగ్గింపు

## సీఎంఆర్ షాపింగ్ మాల్ సీఎండీ మావూరి వెంకటరమణ

**న్యూఢిల్లీ,**
జీఎస్టీని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా రెడీమేడ్ వస్త్రాల ధరలను తగ్గించినట్టు సీఎంఆర్ షాపింగ్ మాల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి వెంకటరమణ తెలిపారు. రెడీమేడ్ వస్త్రాలపై గతంలో 12 శాతంగా ఉన్న జీఎస్టీని ప్రస్తుతం 5 శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా రూ. 2500లోపు దుస్తుల ధరలను 6.25 శాతం వరకు తగ్గించినట్టు ఆయన పేర్కొన్నారు.జీఎస్టీ ప్రయోజనాలను కస్టమర్లకు చేరవేయడంలో సంస్థ ఎల్లప్పుడు ముందువుంటుందని, అలాగే దసరాకు ప్రత్యేక రాయితీలతో డిస్కౌంట్లు అందిస్తున్నట్టు చెప్పారు. రూ.999 కొనుగోలుపై స్పాట్‌గిఫ్ట్, వన్ ప్లస్ వన్ ఫార్లు, కాంబో ఆఫర్లు అందిస్తున్నట్టు




చెప్పారు.

# టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ..

## స్పోర్ట్స్

**న్యూఢిల్లీ,**
ఆసియా కప్‌లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతున్నది. సూపర్-4లో పాకిస్థాన్‌ను 6 వికెట్ల తేడాది మట్టికరిపించింది. దాయాది నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని మరో 7 బాల్స్ మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ టీమ్‌ఇండియాకు మంచి ఓపెనింగ్ ఇచ్చారు. అభిషేక్ శర్మ ఫోర్లు, సిక్సులతో పాక్ బౌలర్లను ఓ ఆటాడుకున్నాడు. ఈ క్రమంలో టీ20ల్లో తక్కువ బాల్స్‌లో 50 సిక్సులు కొట్టిన బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. కేవలం 331 బంతుల్లోనే 50 సిక్సులు బాదిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఆ రికార్డు వెస్టిండీస్ ఆటగాడు ఈవిన్ లూయిస్ పేరుపై ఉన్నది. అతడు 366 బంతుల్లో ఈ ఫీట్ సాధించాడు. మూడో స్థానంలో ఆండ్రే రస్సెల్ ఉండగా, హజ్రతుల్లా జాజై (అఫ్ఘానిస్థాన్),





టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 350 బంతుల్లో 50 సిక్సులు కొట్టిన వారి జాబితాలో నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు.ఇక ఈ మ్యాచ్‌లో 39 బంతుల్లోనే 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74 రన్స్ చేసిన అభిషేక్ మరో రికార్డును కూడా సొతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సర్ బాదాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో రెండుసార్లు తొలి బంతికే సిక్స్‌లు బాదిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

# రెచ్చగొట్టే సంకేతాలు చేసిన హరీస్ రౌఫ్..

## పాక్ బౌలర్ ప్రవర్తనపై విమర్శలు


**దుబాయ్**
ఆసియాకప్‌లో దాయాది పాకిస్థాన్ జట్టుపై ఇండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఆదివారం ఇండియా చాలా ఈజీగా విక్టరీ కొట్టేసింది. కానీ ఆ గేమ్‌లో పాకిస్థాన్ బౌలర్ హరీస్ రౌఫ్ అనుచితంగా వ్యవహరించాడు. తన ప్రవర్తనతో అతను విమర్శల పాలవుతున్నాడు. బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో.. గ్యాలరీలోని ప్రేక్షకులు కోహ్లీ.. కోహ్లీ అంటూ అరిచారు. ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో జరిగిన సంఘటనను గుర్తు చేసే రీతిలో స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు కేకలు పెట్టారు. అయితే ఆ సయమంలో హరీస్ రౌఫ్ అర్థం కాని రీతిలో కొన్ని సంకేతాలు ఇచ్చాడు. విమానం కూలుతున్నట్లుగా అతను తన చేతులతో సిగ్నల్స్ ఇచ్చాడు. చేతి వేళ్లతో 6-0 అని చూపించాడు. ఆ తర్వాత విమానం కూలుతున్నట్లు సంకేతం ఇచ్చాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత యుద్ధ




విమానాలను కూల్చామన్న సంకేతాన్ని రౌఫ్ ఇచ్చినట్లు కొందరు విమర్శకులు అంటున్నారు.దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో శిక్షణ చేస్తున్న సమయంలో కూడా పాక్ ఆటగాళ్లు 6-0 సంకేతం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాక్టీస్‌లో భాగంగా పాక్ క్రికెటర్లు ఫుట్‌బాల్ ఆడుతున్న సమయంలో ఓ బృందం 6-0తో ముందంజలో ఉన్నది. ఆ సమయంలో పాక్ ఆటగాళ్లు 6-0, 6-0 అంటూ అరవడం మొదలుపెట్టారు. భారతీయ జర్నలిస్టుల సమక్షంలో పాక్ క్రికెటర్లు కేకలు పెట్టినట్లు తెలుస్తోంది. ఏదో ఉద్దేశంతోనే పాక్ ఆటగాళ్లు అలా అరిచినట్లు కొందరు పసికట్టారు. ఆదివారం మ్యాచ్‌లో ఛేజింగ్ చేస్తున్నప్పుడు అభిషేక్ శర్మతో కూడా హరీస్ రౌఫ్ గొడవపడ్డాడు. దీంతో హరీస్ రౌఫ్ ప్రవర్తనపై ఆన్‌లైన్‌లో ట్రోలింగ్ జరుగుతోంది.సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఇండియా ఆరు వికెట్ల తేడాతో పాక్‌పై గెలిచింది. భారత బ్యాటర్లు అభిషేక్ శర్మ, గిల్ చెలరేగిపోయారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 105 రన్స్ జోడించారు. అభిషేక్ 74, శుభమన్ 47 రన్స్ చేశారు.

# రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్..

## ఐ డోంట్ కేర్ అంటున్న పాక్ బ్యాటర్




**దుబాయ్**
పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్.. ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. ఆ బ్యాటర్ తన పవర్‌ఫుల్ స్ట్రోక్స్‌తో కాసేపు అలరించాడు. 45 బంతుల్లోనే అతను 58 రన్స్ చేశాడు. ఆల్‌రౌండర్ శివం దూబే బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. అయితే పాక్ జట్టుకు మంచి ఫౌండేషన్ ఇచ్చిన ఫర్హాన్.. హాఫ్ సెంచరీ స్కోరు చేయగానే సంబరాలు జరుపుకున్నాడు. బ్యాట్‌ను రైఫిల్‌లా ఎక్కిపెట్టి.. ఫైరింగ్ చేస్తూ తన హాఫ్ సెంచరీ ఫీట్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఏకే47 గన్‌తో ఫైరింగ్ చేస్తున్నట్లు ఎంజాయ్ చేశాడు. దీనిపై విమర్శలు వస్తున్నాయి. క్రికెట్‌లో ఫైరింగ్ సెలబ్రేషన్ ఏందని కొందరు నెటిజన్లు ఫైర్ అవుతున్నారు.రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్‌పై కామెంట్ చేశాడు ఫర్హాన్. శ్రీలంకతో రేపు సూపర్ 4 మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో ఇవాళ జరిగిన మీడియా సమావేశంలో ఫర్హాన్ పాల్గొన్నాడు. గన్ ఫైరింగ్ సెలబ్రేషన్ గురించి ఎవరు ఏమి అనుకున్నా పట్టించుకోనన్నాడు. తనకు నచ్చినట్లు సెలబ్రేట్ చేసుకున్నట్లు చెప్పాడు. ఎవరేమనుకున్నా ఐ డోంట్ కేర్ అన్నాడు. ఒకవేళ మీరు సిక్సర్ల గురించి మాట్లాడితే, భవిష్యత్తులో అలాంటివి ఇంకా చూస్తారన్నాడు. సెలబేషన్ మాత్రం ఆ టైంలో అలా జరిగిపోయిందన్నాడు. 50 స్కోర్ చేస్తే సెలబ్రేట్ చేసుకోను అని, కానీ ఆ క్షణంలో తన మెదడులో ఆలోచన వచ్చిందని, అందుకే ఆ ఫైరింగ్ సెలబ్రేషన్ చేసుకున్నట్లు చెప్పాడు. తన సంబరాల గురించి ప్రజలు ఎలా మాట్లాడుకుంటారో చెప్పలేనని, కానీ మిగితా సందర్భాల్లో చాలా దూకుడుగా క్రికెట్ ఆడాలన్నాడు. ఇండియాతో ఆడినప్పుడే కాదు, ప్రతి సందర్భంలోనూ దూకుడుగానే ఆడాలన్నాడు.ఇటీవల తమ జట్టు పవర్‌ప్లేలో ఎక్కువగా వికెట్లను కోల్పోయిందని, ఆ సమస్యను పరిష్కరించుకోవాలన్నాడు. మొదటి ఆరు ఓవర్లలోనే వీలైనన్ని పరుగులు చేయాలన్నాడు. పవర్‌ప్లే ఓవర్లను ఉపయోగించుకోవడం లేదని, వికెట్లను చేజార్చుకుంటున్నామన్నాడు.



# ఆ హీరో అంటే పిచ్చి..

## ఆయన పేరుతో ఫ్లేమ్స్ వేసేదాన్ని.. లిటిల్ హార్ట్స్ బ్యూటీ శివాని నాగరం

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు అమ్మాయిలకు మంచి అవకాశాలు దొరుకుతున్నాయి. ఇప్పుడు ఓ తెలుగుఅమ్మాయి వరుసగా సినిమాలు చేస్తూ మంచి విజయాలను అందుకుంటుంది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ శివాని నాగారం. తొలి సినిమాతోనే ఈ అమ్మడు మంచి విజయాన్ని అందుకుంది. సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేంజ్ బ్యాండ్ అనే సినిమాతో పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ తొలి సినిమాతోనే తన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత తాజాగా లిటిల్ హార్ట్స్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ చిన్నది. చిన్న సినిమాగా వచ్చిన లిటిల్ హార్ట్స్ బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది.మౌళి హీరోగా నటించిన లిటిల్ హార్ట్స్ సినిమా తర్వాత శివాని క్రేజ్ మరింత పెరిగింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఈ చిన్నది ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో తన అభిమాన హీరో గురించి తెలిపింది శివాని. తనకు సూపర్ స్టార్ మహేష్ బాబు అంటే చాలా ఇష్టమని చిన్నప్పుడు ఆయన ఫోటోలు న్యూస్ పేపర్ లో వస్తే వాటిని కట్ చేసి దాచుకునేదాన్ని అని తెలిపింది. మహేష్ బాబు ఫోటోలను ఓ బుక్ లో అతికించుకునేదాన్ని అని తెలిపింది శివాని .మహేష్ బాబు ఆంటే నాకు పిచ్చి.. ఆయన ఫోటోలను కట్ చేసి నా ఫోటోల పక్కన అతికించేదాన్ని.. మా అమ్మ అవి చూసి ఏంటి అని అడిగితే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ క్లాస్ కోసం అని చెప్పేదాన్ని.. అంతే కాదు మహేష్ బాబు పేరు కింద శివాని నాగరం అని రాసి ఫ్లేమ్స్ వేసేదాన్ని.. లవ్ కానీ, మ్యారేజ్ కానీ రావాలని నాపేరులో కొన్ని అక్షరాలు యాడ్ చేసే దాన్ని అంత పిచ్చి నాకు మహేష్ బాబు అంటే అని చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# బికినీలో సాయి పల్లవి!

## ఫొటోలు వైరల్.. షాక్‌లో నెటిజన్లు

సాయి పల్లవి ప్రస్తుతం ఈ పేరు తెలియని ప్రజలు, సినీ లవర్స్ ఉండరు. తనదైన శైలిలో మాత్రమే చేస్తూ , అంగీకరిస్తూ కుటుంబ ప్రేక్షకులకు బాగా చేరువైంది. ముఖ్యంగా వారి ఇంటి ఆడపడుచుగా, ఇంట్లో అమ్మాయిగా కూడా మారిందనడంలో సందేహం లేదు.గ్లామర్ అనే పదానికి దూరంగా కేవలం నటనకూ ఆస్కారమున్న చిత్రాలు మాత్రమే నటిస్తూ సావిత్రి, సౌందర్యల తర్వాతి ప్లేసును వారి తరహా గుర్దింపును సైతం సంపాదించుకుంది. టాలీవుడ్‌లో అయితే ఏకంగా లేడీ పవర్ స్టార్ అనే స్టార్ స్టేటస్‌ను దక్కించుకుంది.అయితే.. తాజాగా సాయి పల్లవి బికినీలో కనిపించిన చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో దర్శణమిచ్చి పెద్ద దుమారమే రేపుతున్నాయి. గత సంవత్సరం వివాహం చేసుకుని విదేశాల్లో సెటిల్ అయిన చెల్లెలు పూజా కన్నన్ తో కలిసి సాయి పల్లవి వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది.ఈ నేపథ్యంలో ఇద్దరు కలిసి సముద్ర తీరంలో జలకాలాటలలో మునిగి తేలారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు బయటకు రావడంతో నెటిజన్లు షాక్ అవుతున్నారు. సాయి పల్లవి ఏంటి బికినీ ఏంటి.. ఇది అసలు ఊహించలేదని అంటూ చర్చించుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో రచ్చ చేస్తున్నాయి. మీరూ ఓ లుక్కేయండి.


# అతడితో.. మాట్లాడడం మానేశా



తాను చేసిన ఓ చిన్న తప్పు తన మనసును తీవ్రంగా గాయపరి చిందని, అది ఇప్ప టికీ సరిదిద్దుకోలేని దిగా తన జీవి తంలో మిగిలిపో యిందని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అన్నారు. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు.ఓ మిత్రుడితో కొన్ని కారణాల వల్ల మాట్లాడటం మానేశాను, అయితే, అతను నాకు ఓ మెసేజ్ చేశారు. దానికి ముందు రెండు రోజుల క్రితం అతన్ని చూశాను. కానీ, మాట్లాడలేదు. పైగా అతను పంపిన మెసేజు కూడా నేను రిప్లై ఇవ్వలేదు. కారణం.. అతడి వల్ల ఇకపై ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని భావించాను.కానీ, రెండు రోజుల తర్వాత అతను బ్లడ్ క్యాన్సర్ తో చనిపోయినట్టు తెలిసింది. ఇదే అతను చనిపోయేముందు నాకు పంపిన జ్లో చెప్పాడు. కానీ, నేను ఇలా ప్రవర్తించడం మనసును ఎంతగానో గాయపరిచింది. ఇప్పటికీ అది ఒక మాసిపోని జ్ఞాపకంగా మిగిలిపోయింది' అన్నారు.

# గూస్ బంప్స్ తెప్పిస్తున్న కాంతార చాప్టర్ 1 ట్రైలర్..

## సినిమాపై మరింత పెరిగిన అంచనాలు




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ బ్లాక్‌బస్టర్ 'కాంతార' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'కాంతార చాప్టర్ 1' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోగా, దర్శకుడిగా రిషబ్ శెట్టి మళ్లీ అదే మాంత్రిక ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ విడుదల కాగా, అభిమానులను పూర్తిగా మంత్ర ముగ్ధులను చేసింది. ప్రభాస్ చేతుల మీదుగా విడుదలైన ఈ ట్రైలర్‌లో "నాన్న ఎందుకు ఇక్కడే మాయమయ్యాడు?" అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలవుతుంది. సాంకేతికంగా అత్యద్భుతంగా రూపొందిన ఈ ట్రైలర్ మొత్తం 2 నిమిషాల 56 సెకన్ల నిడివితో సాగుతుంది.గ్రాండ్ విజువల్స్, సాలిడ్ బీజీయం ,షార్ప్ షాట్స్,ఇంటెన్స్ ఎమోషన్స్, ఇవి అన్నీ కలసి ట్రైలర్‌ను అద్భుతంగా మలిచాయి. నేటివిటీ టచ్ మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తుండగా, కథలో ఉత్కంఠను పెంచేలా ప్రతి షాట్ రూపుదిద్దుకుంది. మేకింగ్ స్టైల్, విజువల్ నేరేషన్ అన్నీ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సారి 'కాంతార చాప్టర్ 1'ను పాన్ ఇండియా లెవెల్‌లో రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలుగులో గీత ఆర్ట్స్ ద్వారా రిలీజ్ కానుండగా,నైజాం ప్రాంతంలో ప్రముఖ సంస్థ మైత్రీ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ హక్కులను దక్కించుకుంది. 'కాంతార' ఫస్ట్ పార్ట్ ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న నేపథ్యంలో, ఈ సీక్వెల్‌పై అభిమానులు, సినీ ప్రేమికులు ఆశలు పెంచుకున్నారు. ట్రైలర్ విడుదల కావడం ద్వారా సినిమాపై ఉన్న ఆసక్తి మరింతగా పెరిగింది. సోషల్ మీడియాలో ట్రైలర్‌కు విశేష స్పందన లభిస్తోంది. మొత్తం మీద, 'కాంతార చాప్టర్ 1' ట్రైలర్ ఎమోషన్, మిస్టరీ, విజువల్స్ అన్ని విభాగాల్లో ముచ్చట పడేలా ఉంది. అప్పటి అరణ్యాల్లో దైవాంశ మూర్తీభవించిన భూతకోల ఆవిర్భావం, తదనంతర ఉత్కంఠభరిత పరిణామాలతో ఈ కథను హై ఇంటెన్సిటీ డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కించారని సమాచారం. ముఖ్యంగా క్లైమాక్స్ ఘట్టాల్ని దాదాపు 500 మంది ఫైటర్లు, వారికి సహాయకులు 3000 మంది పాల్గొనగా భారీ స్థాయిలో తెరకెక్కించారని, భారతీయ సినీ చరిత్రలో ఇదొక రికార్డని చెబుతున్నారు. హొంబలే ఫిల్మ్స్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కించింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492